RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 164 మంగళవారం, ఏప్రిల్ 15 2025 , పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# భూ భారతిపై అవగాహన పెంచుకోండి



- చట్టం అమలు బాధ్యతకలెక్టర్లదే
- కలెక్టర్లతో సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టం

**హైదరాబాద్,ఏప్రిల్14:** భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది.సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి.. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే.. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి.. ప్రతీ నియోజక వర్గంలో 3500 ఇందిర మ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి..ప్రతీ నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి.. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలి.. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించండి.. ఎక్కడా తాగు నీటి సమస్య రాకూడదు.. ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

# అభిమాని శపథం



- నెరవేర్చిన ప్రధాని మోడీ

**చండీఘడ్,ఏప్రిల్14:** మోడీ ప్రధాని అయ్యేవరకు , అలాగే స్వయంగా మోడీని కలుసుకునేంతవరకు పాదరక్షలు తొడగనని 2009లో ప్రతిజ్ఞ చేసిన హర్యానా లోని కైతాల్ నివాసి అయిన రామ్‌పాల్ కశ్యప్‌కు ప్రధాని మోడీ పాదరక్షలు తొడిగించారు. సోమవారం నాడు ప్రధాని మోడీ హర్యానా పర్యటన సమయంలో ఈ సంఘటన జరిగింది. తన కోసం 14 ఏళ్లుగా పాదరక్షలు లేకుండా నడుస్తున్న వీరాభిమాని కశ్యప్ శపథాన్ని మోడీ నెరవేర్చారు. దీనికి కశ్యప్ భావోద్వేగంతో చలించిపోయారు. కశ్యప్ ప్రతిజ్ఞ నాకోసం మాత్రమే కాదు. మన దేశానికి సరికొత్త దిశా నిర్దేశం కోసం కోరుకున్న ప్రజలందరి సమష్టి శక్తికి నిదర్శనం. 14 ఏళ్ల పాటు- పాదరక్షలు లేకుండా నడవడం అంటే అంత సులభం కాదు. ఇది త్యాగానికి , చెక్కు చెదరని విశ్వాసానికి పరాకాష్ట ' అని సభికుల హర్షధ్వానాల

# తిరుమలేశుని సేవలో అన్నా కొణిదల

## కుమారుడు మార్క్ శంకర్ పేరిట నిత్యాన్నదానానికి రూ. 17 లక్షల విరాళం



**తిరుపతి ఏప్రిల్ 14:-** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదల దర్శించుకున్నారు సోమవారం వేకువజామున వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోని ప్రవేశించి శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు దర్శన అనంతరం రంగనా యకుల మండపంలో అన్నా కొణిదల కి వేద పండితులు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద హారతులు ఇచ్చారు. స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చు కున్నారు స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన అన్నా కొణిదల స్వామి వారి దర్శనానంతరం ఉదయం 10 గంటల సమయంలో అన్నా కొణిదల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. కుమారుడు కొణిదల మార్క్ శంకర్ పేరిట రూ. 17 లక్షలు విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.




# తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గరు.. జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

**జనగామ/కడప,ఏప్రిల్ 24:** తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి

వివరాలు 2లో

# ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ

- మంత్రులు ఉత్తమ్, దామోదర వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్14:** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసినట్లు- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ అన్నారు. ఏప్రిల్ 14 నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేసిన మంత్రివర్గం.. తొలికాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తొలి నుంచి ప్రయత్నం వేగవంతం చేశా మని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తుందని చెప్పారు. 15 శాతం రిజర్వేషన్లలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. ఇవాళ్టి నుంచి భారీ స్థాయిలో నోటిఫికేషన్లు ఇవ్వనున్నామని చెప్పారు. వర్గీకరణ గురించి గతంలో ఎవరూ పట్టించుకోలేద.. సోషల్ జస్టిస్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉన్నదనే దానికి నిదర్శనం అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో కేబినెట్ కమిటీ-వేసి ముందుకు వెళ్లినట్లు మంత్రి దామోదర తెలిపారు. ఏకసభ్య కమిషన్ నియమించి నిస్పాక్షింగా రిపోర్టు ఇచ్చినట్లు చెప్పారు. 90 రోజుల్లో షమీమ్ అక్తర్ కమిటీ- రిపోర్టు ఇచ్చిందని అన్నారు. వర్గీకరణ అంశంలో కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు ఈ సందర్భంగా మంత్రి దామోదర తెలిపారు.

# నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్‌పి భేటీ

- ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్14:** ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ-ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు

వివరాలు 2లో

# అంబేద్కర్ అందరివాడు..

- ఆధునిక భారతదేశానికి ఆద్యుడు అంబేద్కర్
- ఆ మహనీయుడి మార్గంలోనే కేసీఆర్ పోరు
- భీంరావ్ స్ఫూర్తితోనే ఎన్నో సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ పాలనలో దగాపడిన సబ్బండ వర్ణాలు
- రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రేవంత్ పాలన
- ఏడాదిన్నరైనా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలేది?
- తూఫాన్ వేగంతో మళ్లీ అధికారంలోకి వస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటన
- తెలంగాణ భవన్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి



**హైదరాబాద్, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. దళితజాతిలో జన్మించాడనే కారణంతో ఆయనను కొందరు కొన్ని వర్గాలకే పరిమితం చేయడం బాధాకరమని అన్నారు.

వివరాలు 2లో

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు



**హైదరాబాద్,ఏప్రిల్14 :**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రా ణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను

వివరాలు 2లో

# అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం: జగన్


2లో

# అంబేద్కర్ అందరివాడు..

(మొదటి పేజీ తరువాయి)

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత గొప్ప రాజ్యాంగాన్ని రచించి, ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేసిన ఆద్యు డు అంబేద్కర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ.. భాష, ప్రాంతం, కుల, మతాలతో వైవిధ్యమున్న దేశంలో ఐక్యతకు కృషిచేసిన మహానుభావుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన దూరదృష్టితో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేశారని కీర్తించారు. ఇదే కోవలో చిన్నరాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఆయన, రాష్ట్రాలు ఏర్పాటయ్యే సందర్భంలో విడిపోతున్న రాష్ట్రాల గొంతు నొక్కవద్దని భావించారని తెలిపారు. విడిపోయేందుకు పూర్వపు రాష్ట్రం అనుమతి అవసరం లేదని చెప్పి ఆనాటి రాజ్యాంగ కమిటీ బాధ్యులు వద్దని వారించినా ఆర్టికల్-3ని రాజ్యాంగంలో చేర్చిన గొప్ప నాయకుడని ప్రశంసించారు. **బాబాసాహెబ్ బాటలోనే కేసీఆర్...** 'అంబేద్కర్ ప్రవచించిన బోధించు, సమీకరించు, పోరాడు' అనే సిద్ధాంత స్ఫూర్తితోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుకుసాగారని కేటీఆర్ పేర్కొన్నారు. 'పార్టీ పెట్టిన 2001లో సింహగర్జన సభా వేదిక నుంచే తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలందరికీ వివరించి.. వారందరినీ ఒక్కతాటిపైకి తెచ్చి.. పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని ముద్దాడారు' అని గుర్తుచేశారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత గొప్ప మనసుతో 100కు పైగా గురుకులాలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై రూ.1.20 లక్షలకు పైగా వెచ్చించి నాణ్యమైన విద్యనందించారు. అంబేద్కర్, జ్యోతిబాపూలే, వివేకానందుడి పేరిట ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి శ్రీకారం చుట్టి ఏడువేల మంది నిరుపేద బిడ్డలను విదేశాలకు పంపించిన ఘనత ఆయనకే దక్కింది' అన్నారు. అలాగే చేతిలో వనరులు లేకున్నా పిండికొద్దీ రొట్టె అన్న తరహాలో నిరుపేద దళితుల బతుకుల్లో వెలుగులు నింపే లక్ష్యంతో దళితబంధుకు శ్రీకారం చుట్టారని కొనియాడారు.రాజకీయంగా కొంతమేర నష్టం జరుగుతుందని తెలిసినా వెనుకడుగు వేయకుండా ముందుకెళ్లిన ఖలేజా ఉన్న స్వాప్నికుడని అభివర్ణించారు. 'దళితులను ధనికులుగా మార్చాలని తెచ్చిన ఈ పథకం కింద తన నియోజకవర్గంలో విజయలక్ష్మి ఇండస్ట్రీస్ పేరిట రైస్‌మిల్, కల్వకుర్తి నియోజకవర్గంలో కడ్తాల్‌లో ఓ డెయిరీ ఫాం, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఓ ముగ్గురు కలిసి బస్సు కొని అద్దెకు ఇచ్చారు. తొమ్మిది మంది కలిసి పెట్రోల్ పంప్ పెట్టుకున్నారు. కానీ కొందరు దుష్ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందితే పొందవచ్చు. కానీ నేను మాత్రం గర్వపడుతున్నా.. అంబేద్కర్ జైభీమ్ నినాదాన్ని విధానంగా మార్చుకున్న కేసీఆర్‌కు ఆయన దళంలోని సైనికుడిగా సెల్యూట్ చేస్తున్నా' అని చెప్పారు. **మహనీయుడి చలవతోనే మహిళలకు ఓటు..** అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో మహిళలు ఓటు హక్కు కోసం కొట్లాడుతున్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. మనదేశంలో అంబేద్కర్ దృఢ సంకల్పం, దూరదృష్టితో తీసుకున్న నిర్ణయంతోనే మహిళలకు ఓటు హక్కు వచ్చిందని చెప్పారు. ఆయన ఆచరించిన సిద్ధాంతాలు, విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఉద్ఘాటించారు. **తుఫాన్ వేగంతో అధికారం!..** 'రేవంత్ 16 నెలల పాలనలో అన్నివర్గాలు మోసపోయాయి.. కులమతాలకతీతంగా ఈ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ రోజు మీరు బయటకెళ్లి ఎవరికి ఓటేస్తరని ఎవ్వరినైనా అడగండి.. ఆటోవాలాల నుంచి అంతరిక్షంలోకి పంపే రాకెట్లు తయారుచేసే వ్యక్తి దాకా ఒకటే మాట చెప్తున్నరు.. సీఎం రేవంత్‌రెడ్డిని జల్ది ఇంటికి పంపించాలని అంటున్నరు.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్ తుఫాను వేగంతో అధికారంలోకి వస్తుంది.. ఇందులో ఏ అనుమానమూ లేదు' అని కేటీఆర్ అన్నారు. నాడు అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఆయన రాసిన రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరగడం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట మల్లికార్జున్ ఖర్గేతో చేవెళ్ల సభలో పచ్చి అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు.'ఈ రోజు బాబాసాహెబ్ జయంతి రోజున సీఎం రేవంత్‌రెడ్డిని సూటిగా అడుగుతున్న.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదహారు నెలలు దాటినా అంబేద్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షలు ఎంతమందికి

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిపై చీటింగ్ కేసు

**హైదరాబాద్,ఏప్రిల్14:** హాస్పిటల్‌కు సామగ్రి ఉపయోగించుకొని చెల్లించాల్సిన బకాయిని చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్న టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై చీటింగ్ కేసు నమోదైంది. పేట్ బషీరాబాద్ పోలీస్ పరిధి జీడిమెట్ల విలేజ్‌లో ఉండే హౌస్ కీపింగ్ కాంట్రాక్టర్ ఏసుబాబుకు చెందిన సంస్థ నుండి ఎమ్మెల్యేకు సంబంధించిన అరుంధతి ఆసుపత్రిలో క్లీనింగ్ కాంట్రాక్టు కింద 50 లక్షల రూపాయల పనులు జరిగాయి. దీనికి సంబంధించిన బకాయి, డబ్బులు చెల్లించకుండా ఎమ్మెల్యే ఇబ్బంది పెడుతున్నాడంటూ యేసుబాబు అనే వ్యక్తి పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు స్పందించిన పోలీసులు మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి పై విచారణ జరిపారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్‌ను రూ. 20 లక్షలు మోసం చేశారంటూ మర్రి రాజశేఖర్‌పై చీటింగ్ కేసు నమోదు చేశారు. విజన్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ సర్వీస్ ద్వారా అరుంధతి హాస్పిటల్‌కు 40 మంది సిబ్బంది కేటాయింపు జరిగిందని, వారు పనులు చేశారని మొత్తం రూ.50 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్న రాజశేఖర్‌రెడ్డి పలు దఫాలుగా రూ.30 లక్షలు చెల్లించి మిగతావి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ డబ్బులు ఇవ్వాలని అడిగితే ఏం చేసుకుంటావో చేసుకో అంటూ బాధితున్ని బెదిరించాడని ఏసుబాబు తెలిపారు. దీంతో దిక్కుతోచక బాధితుడు ఏసుబాబు ఎమ్మెల్యే డబ్బులు ఇవ్వడం లేదంటూ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు రాజశేఖర్ రెడ్డిపై బిఎన్ఎస్ చట్టం ప్రకారం చీటింగ్ కేసు నమోదు చేశారు.

## చరిత్రలో నిలిచిపోయేలా రజతోత్సవ సభ

**● సూర్యాపేట సన్నాహక సభలో ఎమ్మెల్యే జగదీవ్ రెడ్డి**

**సూర్యాపేట,ఏప్రిల్14:** చరిత్రలో నిలిచిపోయేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. రజతోత్సవ సన్నాహక సభను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు జగదీశ్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న సభకు తరలివెళ్లేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ స్పీచ్ కోసం ప్రజలంతా ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వైఫల్యం చెందిందని జగదీశ్ రెడ్డి అన్నారు. నెరవేర్చలేని హామీలతో కాంగ్రెస్ అభాసుపాలైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీపై అన్ని రంగాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని తెలిపారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదు.. రైతు బీమా లేదు.. రుణమాఫీ పూర్తి కాలేదని.. ఆసరా ఫించన్లు పెంచలేదని.. ఉన్న పింఛన్లు సమయానికి ఇస్తలేరని విమర్శించారు. ఎన్నికల ముందు అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులు ఎత్తేసే దుస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలకు మోసపోయి ప్రజలు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల ప్రజల నోట నేడు కేసీఆర్ మాటలే వినిపిస్తున్నాయని జగదీశ్ రెడ్డి తెలిపారు. నీళ్లు లేక ఎండిన పంటలు.. చేతికొచ్చిన ఎంతో కొంత పంటకు మద్దతు ధర లేక అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, రైతాంగం ఇలా అన్ని రంగాలలో ఎవరి నోట విన్న నేడు కేసీఆర్ మాటే వినిపిస్తుందని అన్నారు. గత పదేండ్లు బీఆర్ఎస్ హయాంలో.. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రశాంత వాతావరణాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటు-న్నారని తెలిపారు. ఉద్యమ సమయంలోనే అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల అభివృద్ధితో మన రాష్టాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. అటు-వంటి గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని అన్ని రంగాల ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో ఇంకా మూడున్నర ఏండ్లు ఎలా బతకాలో అని అన్ని రంగాల ప్రజలు ప్రశ్నార్థకంగా ఉన్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. ఎప్పటి-కై-నా తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అంతా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాటల కోసం ప్రజలంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సకాలంలో చేరుకునేలా అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



## గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరకలేదు

(మొదటి పేజీ తరువాయి)

చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించా మని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందం టూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ-ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధి కారం లోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పార్క్ హయత్‌లో అగ్నిప్రమాదం

**● క్రికెటర్లకు తప్పిన ముప్పు**

**హైదరాబాద్,ఏప్రిల్14:** వేసవి కాలంలో పలు అగ్నిప్రమాదాలు చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. వరుస అగ్నిప్రమాదాలతో నగరం ఉలిక్కిపడుతోంది. ఇప్పుడు తాజాగా ఓ ప్రముఖ హోటల్‌లో మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో హోటల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమైంది. అయితే ఇదే హోటల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ కూడా బస చేయడంతో ఒకింత ఆందోళన నెలకొంది. నగరంలోని బంజారాహిల్స్ పార్క్‌హయత్‌లో సోమవారం ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. పార్క్‌హయత్‌లోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు అలముకున్నాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది త్వరితగతిన మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అయితే ప్రమాదం ఎలా జరిగింది... మంటలు ఏ విధంగా అంటు-కున్నాయి అనే వివరాలు మాత్రం తెలియాల్సి ఉంది. అయితే పార్క్‌హయత్ హోటల్‌లోనే హైదరాబాద్ సన్‌రైజర్ టీ-ం బస చేస్తోంది. ఈ హోటల్‌లోనే ప్రమాదం జరగడంతో అభిమానులు ఒకింత భయాందోళనకు గురయ్యారు. కానీ సన్‌రైజర్ టీంకు ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్లేయర్లు అంతా సేఫ్‌గా ఉన్నారని హోటల్ సిబ్బంది తెలపడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## చేర్యాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య**



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**దళిత బహుజనవర్గాల ఆశా జ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్,-ఆయన వల్లనే తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించింది.. చేర్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,దళిత బహుజనవర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అని అన్నారుదమనందరి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు అంబేద్కర్ చదువు తో అన్ని వర్గాలకు భవిష్యత్ ను మార్చేందుకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అని అన్నారు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద దేశం మనది..అత్యంత పవర్ ఫుల్ రాజ్యాంగం మనదే..రాజ్యాంగం లేకపోతే అనాగరికతం ఉండేది.. సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలో అందరికీ సమన్యాయం జరిగిందని కొనియాడారు ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**మానకొండూరు అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 14 ఏప్రిల్:**ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మానకొండూరు అసెంబ్లీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగ బద్ధంగా సాధ్యమైందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. గురుకులాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నా మన్నారు. విద్యతో పాటు పలు అనుబంధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వారికి ఆనాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను ఇప్పించింది అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. విదేశీ విద్యానిధి ద్వారా దళిత గిరిజన బిడ్డలకు ఆనాడు తెలంగాణ రాష్ట) ప్రభుత్వం విదేశీ విద్యను అందించిం దని గుర్తుకు చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు,మండల ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సాదుల్, మాజీ ఎంపీటీసీ గొట్టిపర్తి పర్శరాములు, పట్నం అశ్విని శ్రీనివాస్,సావనపల్లి వనజ -అనిల్, మీసరగండ్ల అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, కొట్టె వెంకన్న, చదువల సతీష్, అంతగిరి భాస్కర్, దొంతుల శంకర్, బాబు సింగ్,పట్నం మహేందర్, సతీష్, కదురు శేఖర్, దయ్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా సత్తుపల్లి ,వేంసూరు లో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించిన అఖిలపక్ష నేతలు






**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 14:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని వివిధ పార్టీలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముందుగా స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో తీసుకొచ్చినటువంటి వక్ఫ్ బోర్డు సవరణ చట్టం తక్షణమే రద్దు చేయాలని భారత రాజ్యాంగానికి విరుద్ధంగా తీసుకొచ్చినటువంటి ఈ నల్ల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న నేతలు కార్యకర్తలు నినదించారు.భారత రాజ్యాంగాన్ని మనువాద మోడీ ప్రభుత్వం నుండి కాపాడుకుంటామని , రాజ్యాంగ వ్యతిరేకంగా తీసుకుని వచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని కోరారు.అలాగే సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలం కందుకూరు గ్రామం లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. వేంసూరు మండలం లోని వివిధ రాజకీయ పార్టీల నేతలు,ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ,యంయల్ పార్టీ,బిఎస్పీ, ప్రజా సంఘాలు,ఉద్యోగ సంఘాలు,యంఆర్ పిఎస్ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు- డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు- పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు

# సామాజిక విప్లవవాది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు**

**హుజూర్ నగర్ నియోజకవర్గం ప్రజాప్రతినిధి రిపోర్టర్ భార్గవ్ గౌడ్:**దేశంలో మొదటి సామాజిక విప్లవవాది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన



సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యంలో తాను అనుభవించిన వివక్షతతో కూడిన చేదు జ్ఞాపకాలు భవిష్యత్ తరాలకు లేకుండా చేయాలని తన జ్ఞాన సంపదతో పూనుకున్న మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. సామాజిక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా అణగారిన వర్గాల తరుపున పోరాడిన మేటి నాయకుడు అన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో క్రియాశీలక పాత్ర పోషించి దేశ ప్రజలందరికీ సమానత్వం, స్వాతంత్రం అందించిన గొప్ప మానవతావాది అన్నారు.అన్ని వర్గాలకు సమాన హెూదా గుర్తింపునియడం ఆయనకే సాధ్యమైందన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు సోమ గాని కృష్ణ, జక్కుల శ్రీను, ఇందిరాల వెంకటేశ్వర్లు, యల్లావుల ఉమా, చక్రాల స్టాలిన్, జడ వెంకన్న, చెన్నగాని సైదులు, యల్లావుల సురేందర్,నలమాద వెంకటేశ్వర్లు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు నిర్వహించిన ర్యాలీ**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ ఎంపీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను




కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపర్చే విధంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడారని ఎంపీ మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్య క్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం పైనే ఉందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# వెలివాడల తొలిపొద్దు బాబా సాహెబ్ అంబేద్కర్

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**అంటరాని కులాల ఆశాజ్యోతి భారతదేశ జాతి ప్రజల వెలుగు దివ్వే, వెలి వాడల తొలిపొద్దు ప్రపంచ మేధావి, నవయుగ పురుషుడు, భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కరని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కొనియాడారు.సోమవారం రోజున హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ మన భారత రాజ్యాంగంలో పొందు పర్చిన హక్కులు ఆవకాశాలను బిక్షగా కాకుండా హక్కుగా స్వికరించాలని చెప్పిన మహాను భావుడు అంబేద్కర్ అన్నారు. అంటరానితనం, అవమానాలు, అస్పృశ్యత మూడ నమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.కుల పీడన మహమ్మారిని కుకటి వేళ్ళతో పెకిలించాలని అన్నారు. ఆర్టికల్ 03 ప్రకారం చిన్న రాష్ట్రాలు ఏర్పాటు కావచ్చని చెప్పిన విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని, ప్రజలకు కూడు, గూడ విద్య,



వైద్యం, సంక్షేమం, రక్షణ, చట్టాలకై, బడ్జెట్ లో నిధుల సాధనకై, జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ రంగాలలో సంక్షేమ ఫలాలు అర్హులైన పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే ఫలాలు అందేవిధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ కార్పొరేషన్ అందిస్తున్న రాజీవ్ యువ వికాస్ ధరఖాస్తు దారులందరికి బ్యాంక్ లింక్ లేకుండా రుణాలు అందించాలన్నారు.గడువు తేదిని ఈనెల ఆఖరి వరకు కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ హసన్ పర్తి డైరెక్టర్ చుంచు విజేందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం, మాజీ ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్ గౌడ్,డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, న్యాయవాది బచ్చలికూరి సారంగ పాణి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నందిపాక బాస్కర్,



జిల్లా సీనియర్ నాయకులు సందెల రవీందర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సూరం వాసుదేవ రెడ్డి, పొలెపల్లి రాజు, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్, డిబిఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్,ట్రేడ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కస్తూరి రవి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అశోక్, నాయకులు కలకొటి సుధాకర్, శ్రీపతి సారయ్య, పోలేపల్లి రవి, చుంచు సరేష్, ప్రశాంత్,టియంజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సందేల రాజు, సుందర్, చుంచు సత్యం, అనిల్, రాకేష్, సంతోష్, నరేష్, రవి, కరుణాకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**వెలకట్ట గ్రామంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాల్లో అంబేద్కర్ యువజన సంఘం, సిపిఎం పార్టీ తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొనగ ముందుగా వెలికట్ట, ఆరేపల్లి,రవీందర్ నగర్ గ్రామాల్లోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించి వెలికట్ట గ్రామ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో బాబాసాహెబ్ అంబేద్కర్134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు మాట్లాడుతూ అనగారిన జనాల ఆశాజ్యోతి, పేద ప్రజల కష్టాలను కళ్లారా చూసి మనుషుల మధ్యల అసమానతలను, వారి కష్టాలను



తొలగించాలనె సంకల్పంతో అంటరానితనాన్ని దూరం చేసే పలు సంస్కరణలు చేసిన గొప్ప మేధావి అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు, యువత మేల్కొని అంబేద్కర్ సూచించిన దారిలో నడవ కపోతే భవిష్యత్తులో చాలా నష్టం జరుగుతుందని, రాజ్యాంగమే ప్రమాదంలో పడే సూచనలు కనపడుతున్నాయన్నారు.అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడవాలని భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి లాంటి కొన్ని శక్తులను ఎదుర్కొని, అవి రాజేసే మతోన్మాదా జ్వాలలను వ్యతిరేకించే తరుణం ఆసన్నమైందన్నారు.నేటికీ అందరికీ సమాన హక్కులు,అవకాశాలు అనే సిద్ధాంతం నెరవేరలేదని, ఇంకా ధనిక, పేద చిన్న,పెద్ద భేదాలు కొనసాగుతూనే ఉన్నాయని, కొంతవరకు అంటరానితనం రూపు మారింది తప్ప కుల నిర్మూలనపూర్తిగా సాధ్యపడలేదని వాపోయారు.

# బీసీ హక్కుల సాధన సమితి నేరేడుచర్ల జేఏసీ మరియు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో విశ్వ మేధావి అంబేద్కర్ జయంతి వేడుకలు



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )**విశ్వమేధావి రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో బీసీ హక్కుల సాధన సమితి నేరేడుచర్ల జేఏసీ మరియు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధూళిపాళ ధనుంజయ నాయుడు రాపోలు నవీన్ కుమార్ వాసా పల్లయ్య జిలకర రామస్వామి మాట్లాడుతూ.... దేశ ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించి అట్టడుగు వర్గాల వారికి రిజర్వేషన్ కల్పించి ప్రపంచాలోని అన్ని దేశాలు పర్యటించి ఆయా దేశాల జీవన విధానాన్ని పరిశీలించి భారత రాజ్యాంగం రచించిన మేధావి అంబేద్కర్ అని ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని రానున్న స్థానిక ఎన్నికల్లోఓటు అమ్మకు... ఓటు కొనకు అనే నిదానముతో ముందుకు కొనసాగాలని 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఐక్యంగా స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని అందుకు అంబేద్కర్ జయంతి పునాది కావాలని వారు విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ కలలు కన్న సామాజిక న్యాయం అమలు జరగాలంటే అట్టడుగు వర్గాల వారు అధికారులంలో కి రావాలని మను ధర్మాన్ని తగలబెట్టాలని ఎందరో మహనీయుల త్యాగంతో ఇప్పుడిప్పుడే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు ఐక్యతగా ముందుకు వెళుతున్నారని ఈ విధానం



మరింత ముందుకు వెళ్లాలని ఈ ఐక్యత కొనసాగాలని అదే అంబేద్కర్ కు ఇచ్చే ఘన నివాళి అని వారు అన్నారు కార్యక్రమంలో... ఇంజమూరి రాజేష్ ఇంజమూరి పున్నయ్య యడవల్లి చంద్రయ్య, చిలక రాజు శ్రీను కొమ్రరాజు వెంకట్ తక్కెళ్ళ నాగార్జున అమరారపు శ్రీనివాస్ మర్రి నాగేశ్వరరావు వింజమూరు వెంకటయ్య వడ్లమూడి ఉపేందర్ వాసా కరుణాకర్ అంబటి బిక్షం ఎండి సయ్యద్ పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలు




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి కార్యాలయం అంబేద్కర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని,విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మన మంతా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్పి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,లాల్ బాబు మరియు ఎస్సైలు నరేష్,రమణా రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడుని హత్య చేసిన ప్రియురాలు అరెస్ట్ .. రిమాండ్ కు తరలింపు: ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న మడికంటి లావణ్య 35 సం,, (స్వ గ్రామం రాఘవాపురం , చింతలపూడి మండ లం ఏలూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ )అనే మహిళ తన భర్తతో గొడవల వలన విడిపోయి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఓ అపార్ట్ మెంట్ లో తన తండ్రితో కలిసి ఉండేవారు. ఏడాది క్రితం లావణ్య వాళ్ళ తండ్రి మరణించారు. అప్పటికే కొసనా రవి ప్రసాద్ అనే వ్యక్తి ఆమెకు పరిచయం అయ్యి , ఇద్దరు కలిసి సత్తుపల్లిలో కిరాయికి రూమ్ తీసుకోని సహ జీవనం సాగిస్తున్నారు. గత 5 నెలల క్రితం ఖమ్మం నేతాజీ నగర్ కు వచ్చి ఇల్లు అద్దెకు తీసుకోని టైలరింగ్ పనులు చేస్తూ ఇద్దరు కలిసి ఉంటున్నారు. ఇద్దరి మద్య తరుచు గొడవలు జరుగుతున్నాయి. ఏప్రియల్ 6 వ తేదిన కొసనా రవి ప్రసాద్ సాయంత్రం పూట బాగా మద్యం త్రాగి వచ్చి అనుమానంతో లావణ్యతో గొడవ పడ్డాడు. సుమారు రాత్రి 7:00 నుండి 8:00 గంటల మద్య ఇద్దరు బెడ్ రూమ్ లోనికి వెళ్లి పడుకున్నారు. అతను లావణ్య కుడి చెయ్యి పై గట్టిగా కొరికాడు. అతని భాదలు తట్టుకోలేక అతన్ని చంపాలనే ఉదేశ్యంతో బనియన్ తో మెడకు గట్టిగా బిగించి ఊపిరి ఆడకుండా చేసి కాళ్ళతో తన్నగా అతను క్రింద పడి చనిపోయినాడు.ఆదివారం నిందుతురాలును ఆరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పర్చడం జరిగిందని ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు, ఒకరు మృతి

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** మర్పడగ గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయం సమీపంలో సోమవారం ఉదయం 2:30 గంటల సమయంలో వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీ కొని ప్రమాదం జరిగిన సంఘటనలో కారులో ఇద్దరు వ్యక్తులు ఇరుక్కుపోయారనె సమాచారం తెలుసుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్, పైలట్ శ్రీనివాస్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని



రిస్క్యూ టీమ్ తో కలిసి దాదాపు రెండు గంటలు కష్టపడి క్షత్తగాత్రులని బయటకి తీయగా గాయపడ్డ డ్రైవర్ సాయి బాబా అనే వ్యక్తిని సిద్దిపేట ఏరియా హాస్పిటల్ తరలించరని, ఈ ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చున్న అనిల్ మృతి చెందినట్టుగా తెలిసింది.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 14:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం నాడు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, వివిధ పార్టీ ల అధ్యక్షులు,వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని చేగుంట పట్టణ కేంద్రం లో, చందాయిపెట్, పెద్దశివనూర్, వడియారం,బోనాల, ఇబ్రహీంపూర్, పొలం పల్లి,గ్రామలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా






**మన ప్రజాప్రతినిధి/జహీరాబాద్ :**భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతిలిసందర్భంగా శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు పట్టణంలోని రహదారి, మున్సిపల్,బాబు మోహన్ కాలనీలి ,లో గల విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా,ప్రజాస్వామ్య పరిరక్షకుని గా,సంఘసంస్కర్తగా,విఖ్యాతుడైన అంబేద్కర్ గారికి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి ఆత్మ చైర్మన్ లు విజయ్ కుమార్ , పెంట రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,పాక్స్ చైర్మన్ చైర్మన్ మచెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మొహి ఉద్దీన్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,యువ నాయకులు మిథున్ రాజ్,మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ, బి ఆర్ ఎస్వీ అధ్యక్షులు రాకేష్ ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా జహీరాబాద్ ఎంపీ

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నా**
**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారు**
**మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్**






**మన ప్రజాప్రతినిధి/జహీరాబాద్ :** జహిరాబాద్: జహిరాబాద్ పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ ఏ చంద్రశేఖర్ గారు పాల్గొని ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత లిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలామాల వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు,మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని ప్రపంచం గుర్తించిన మేధావి అని, అంటరానితనం వీరోచిత పోరాటం చేసిన గొప్ప తిరుగుబాటుదారుడాని అన్నారు . దేశానికి రాజ్యాంగాన్ని అందించి అందరికీ సమాన హక్కులు కల్పించారని, ఓటు అనే ఆయుధాన్ని దేశ ప్రజలకు హక్కుగా ఇచ్చారని, దేశం కోసం ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం. నర్సింలు గారు,మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి గారు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ గారు,ఏఎంసీ డైరెక్టర్లు మాజీ ఎంపిటిసి అశోక్ గారు,కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి రాములు గారు, శుక్లవర్ధన్ రెడ్డి గారు,ఖాజా గారు, నాయీమ్ గారు, మొయిజ్ గారు, స్వామి గారు, వివిధ విభాగాల నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా





**మన ప్రజా ప్రతినిధి//దుబ్బాక కాంసెన్సీ:**భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా లోని అంబేద్కర్ భవన్ లో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌ.శ్రీ.బక్కి వెంకటయ్య గారు పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.లిబికార్యక్రమం అనంతరం హరీష్ రావు గారు వెంకటయ్య గారిని శాలువాతో సన్మానించార ఈ కార్యక్రమంలో తన్నీరు హరీష్ రావు బక్కి వెంకటయ్య గార్లతో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల-రాజనర్సు, నారాయణ,సతీష్,ఇతరకౌన్సిలర్‌లు,ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతి నిధులు,ఇతరులు ఉన్నారు.

## రాజీవ్ రహదారి కలెక్టరేట్ సమీపంలో రోడ్డు ప్రమాదం



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:** దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రెండు కార్లు,ఒక ట్రాక్టర్ ఒకటికొకటి ఢీకొన్న సంఘటనలో హైదరాబాద్ కు చెందిన తణ్మయి 32, గీత 40, రోహిత్ 38, రుద్రన్స్ 04, లు మంచిర్యాల వద్ద దైవ దర్శనం చేసుకుని వెళ్తున్న వీరి కారును దుద్దెడ శివారులో ఉన్న కలెక్టర్ ఆఫీస్ దగ్గర వెనక నుండి వస్తున్న కారు బలంగా ఢీ కొని డివైడర్ అవతలి వైపు దూసుకు వెళ్ళగ, వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొన్న సంఘటన జరిగినట్టు తెలిసింది.ప్రమాద విషయం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ హుటాహుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి గాయపడిన బాధితులకు ప్రాథమిక చికిత్స అందిస్తు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు 108 సిబ్బంది తెలిపారు .

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం అని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ విభాగం ఈ నెల 14 నుండి 20 వరకు నిర్వహించ నున్న అగ్ని మాపక వారోత్సవాల నేపథ్యం లో వరంగల్ జిల్లాలో రూపొందించిన పోస్టర్ (గోడపత్రిక) పాంప్లెంట్ (కరపత్రం)ను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ “అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఒక అతి చిన్న నిప్పు రవ్వను అలక్ష్యం చేసినా అది మనకు అతి ఘోరమైన ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించ వచ్చని, దేశసంపద ధ్వంసం కావచ్చని కాబట్టి అగ్ని విషయంలో



ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని సూచించారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నష్టాన్ని అరి కట్టొచ్చని ముఖ్యంగా గృహిణులు దేవుని వద్ద దీపాలు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ ఇండస్ట్రీస్ లలో అగ్నిమాపక విభాగం వారు జాగ్రత్తలను సూచిస్తారని నిర్మాణాలు చేపట్టే క్రమంలో ఖచ్చితంగా వారు సూచించే పద్ధతులను పాటించాల్సి ఉంటుందని అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు దాన్ని అరికట్టడానికి ఫైర్ ఫైటింగ్ వంటి ప్రక్రియల ద్వారా అగ్ని కీలలు ఇతర ప్రాంతాలకు వ్యాపించ కుండా చర్యలు చేపడతారని అన్నారు. వేసవి కాలం నేపధ్యంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఇందుకు సంబంధించి అగ్నిమాపక విభాగం వారు రూపొందించిన కరపత్రాలు గోడ పత్రాల ద్వారా ప్రజలు అవగాహన పొంది ప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్ లు ప్రవీణ్ కుమార్ భోగి సువర్ణ సురేష్ దిడ్డి కుమారస్వామి డిఎఫ్ఓ కే వి సతీష్ కుమార్ ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు జమేధార్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా .బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్



**మన ప్రజాప్రతినిధి/జహీరాబాద్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ డైరెక్టర్ మరియు మోటివేషన్ స్పీకర్ ప్రకాష్ మరియు వారి బృందం అందరూ కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ 134వ జయంతి సందర్భంగా డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూభారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి మన అందరికీ పండగ రోజు అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ఇచ్చిన రాజ్యాంగం వల్లనే ఈరోజు మనం స్వేచ్ఛగా ఉన్నాము .అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు వెనుకబడిన దళిత మరియు వెనుకబడిన వర్గాలకు మంచి చేయాలనే ఆలోచనతో రాశారు అన్నారు.అంబేద్కర్ గారిని ఏ కులానికి ఏ మతానికి అంటగట్టకూడదు ఎవరైతే వెనుక పడ్డారో ఎవరైతే అనగదొక్కబడుతున్నారో వాళ్లకు మంచి చేయాలని ఆలోచించిన గొప్ప మహానుభావుడనీ చెప్పారు ఇట్టి కార్యక్రమంలో దీక్ష సాక్షి సీఈఓ రత్నం,రాజ్ కుమార్, కనకరాజు, శ్రావణ్, ప్రేమ్ రాజ్, కుమార్,జోసెఫ్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ మున్సిపల్ మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, కార్యదర్శులు మొగిలిపాక పరశురాం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ సిఐలు, ఎస్ఐలు కాంగ్రెస్ పార్టీ , బిఆర్ఎస్ పార్టీ , బిజెపి పార్టీ నాయకులు, అన్ని పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,వివిధ కుల సంఘాల నాయకులు, మాజీ మేయర్లు, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## కీసర విద్యుత్ కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చన్ కీసర:**కీసర విద్యుత్ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా కీసర విద్యుత్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన శిలాపలక ఆవిష్కరణ మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా, ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నటువంటి స్టేట్ లెవెల్ బాడీ, అప్పిగూడ సర్కిల్ బాడీ, కీసర డివిజన్ బాడీ మరియు కీసర సెక్షన్ లో పనిచేస్తున్న టువంటి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ విద్యుత్ ఉద్యోగులు.కీసర సెక్షన్ ఆర్గనైజేషన్ సెక్రటరీస్ వి.పరశురామ్,జె.వేణుగోపాల్, కె.యాదయ్య, పి. శ్రీను, ఎం.నవీన్ కుమార్, వై.ప్రభు, భాస్కర్, ఆంజనేయులు, వంశీ, రాజు, ప్రవీణ్ కుమార్, స్వామి,మధు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లాలో అంబేద్కర్ కు అవమానం





**మనప్రజాప్రతినిధి/చేర్యాల జనగామ:**మద్దూరు : దేశంలో నలు మూలల డా. బీఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకుంటుంటే ఒక గ్రామంలో కొందరి రాజకీయ స్వలాభం కోసం అంబేద్కర్ కు అన్యాయం జరిగింది. సోమవారం దేశంలో సామాన్యులు, నిమ్న జాతులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన అనేకమంది సమాజంలో తలెత్తుకు తిరుగుతున్నారంటే కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అలాంటి వ్యక్తికి ఆయన జయంతి రోజే తీరని అవమానం చేశారు. గాగిల్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అంబేద్కర్ విగ్రహం నిర్మించి విగ్రహావిష్కరణ చేయలేదు. ప్రభుత్వం మారడంతో ఈ సమయంలో విగ్రహావిష్కరణ చేస్తే ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న నాయకులకు పేరు ఎక్కడ వస్తుందో అని విగ్రహానికి వరదలు చుట్టి అలాగే వదిలేశారు. నేడు అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గత 4 సంవత్సరాల నుండి విగ్రహావిష్కరణకు నోచుకోకుండా ఉండడంతో గుర్తు తెలియని వీరాభిమానులు ఉదయం కుంకుమ బొట్టు పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూల దండలు వేసి విగ్రహావిష్కరణ చేసినారు. ఈ విషయం తెలిసి జీర్ణించుకోలేక గ్రామ మాజీ సర్పంచ్ భర్త బొల్లు చంద్రమౌళి బీఅర్ఎస్ కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తిరిగి విగ్రహంకు పరదాతో చుట్టించడంతో అంబేద్కర్ అభిమానులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి..

**రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం..**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో.....**





**మన ప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** అంబేద్కర్ ఆశయ సాధన కోసం దళిత, బహుజనులందరూ ఏకమై పోరాడాలని మానవత్వాన్ని మరిచి మతోన్మాదాన్ని ప్రేరేపించే వారిని రూపుమాపడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సోమవారం రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జన్మదినం సందర్భంగా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అంబేద్కర్ గారు తను దళిత కులంలో పుట్టి నందుకు అనేక అవమానాలను కష్టాలను భరించుకుంటూ వాటిపై పోరాడుతూనే ప్రపంచంలో ఎవరు చదువని విధంగా పై చదువులు చదివి ప్రపంచ మేధావిగా పేరు తెచ్చుకొని నాలా ఏ దళిత బహుజనులు ఇబ్బందులు పడకూడదు ఈ భూమిపై జన్మించిన ప్రతి మానవుడు స్వేచ్ఛ, సమానత్వం తో జీవించాలని అన్ని రంగాలలో ఎదగాలని మనకు రాజ్యాంగాన్ని రూపొందించినప్పటికీ దీనిని స్వతంత్ర అనంతరం మన దేశాన్ని పాలిస్తున్న పాలకులు, రాజకీయ పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పలాలను ఎస్సీ, ఎస్టీ దళిత బహుజనులకు దక్కకుండా అగ్ర వర్ణాల కు దోచిపెట్టాయని ఇంకనూ ఈ విధానం కొనసాగకుండా దళిత బహుజనులకు మేం ఎంతో మాకు అంత సమానం వాటా అన్ని విధాలుగా అందేలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సూచించిన మార్గంలో ఉద్యమించి సాధించుకోవాలని పూర్తిస్థాయిలో సాధించుకున్న నాడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఈ ఉద్యమాలలో పార్టీలకతీతంగా దళిత బహుజనులు అందరూ కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి ఎం డి ఎజాస్, , తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**చేర్యాల పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. దళిత కుటుంబంలో జన్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఉన్నత చదువులు చదివి అణచివేతకు అవమానాలకు గురై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల శ్రేయస్సు కోసం భారత రాజ్యాంగాన్ని నిర్మించి రిజర్వేషన్ల ద్వారానే అణగారిన వర్గాలకు అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో గొప్ప ఆలోచనలతో భారత రాజ్యాంగాన్ని నిర్మించి అంటరానితనాన్ని రూపుమాపిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జంగిలి యాదగిరి, మండల నాయకులు తుప్పతి రాజు, అందె పర్శరాములు, ఇతర నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు

## ప్రకృతి వైపరీత్యానికి భారీగా నష్టపోయిన కౌలు రైతు!లక్షలు వెచ్చించా:ఒగ్గు సత్యనారాయణరెడ్డి

**ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపులు**



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 14.:** వేంసూరు, ఏప్రియల్, 14,మన ప్రజాప్రతినిధి న్యూస్:- గత మూడు రోజులుగా ప్రకృతి లో జరుగుతున్న మార్పుల నేపథ్యంలో వీచిన భారీ ఈదురు గాలులకు, తేలికపాటి వర్షానికి మండలంలో ఉద్యాన వన పంటలైన మొక్కజొన్న, మామిడి,అరటి,డ్రాగన్ ఫ్రూట్ తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి.మామిడి కాయలు రాలి చెట్లు విరిగిన దుస్థితి దాపురిం చింది.మొక్కజొన్న ఒరిగి నేల మీద పడిపోయిన స్థితి ఉంది.మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామ శివారులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో సాగులో ఉన్న అరటి,డ్రాగన్ ఫ్రూట్ తోటలు కుప్పకూలిపోయి అరటి గెలలు పడిపోయాయి సాగుకు వీలు లేకుండా ధ్వంసం అయ్యాయి.అరటి,డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న కౌలు రైతు ఒగ్గు సత్యనారాయణరెడ్డి మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ సుమారుగా 06 లక్షల వరకు వెచ్చించామని,ఒక్కసారి కూడా దిగుబడి రాలేదని ప్రభుత్వం ప్రకృతి వైపరీత్య చట్టం కింద తనను ఆదుకోవాలని,ఉద్యానవన అధికారులు పరిశీలించాలని కోరారు.వేంసూరు రైతువేదిక వద్ద మండల వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్ కు సోమవారం వినతిపత్రాన్ని అందజేయగా ఉద్యానవన శాఖ అధికారికి తెలియపరుస్తామని హామీ ఇచ్చారు.